# వెధవా! నీవూ వెధవవే!!

స్థలం: విజయవాడ
కాలం: వర్తమానం

"రంజిత్! నీనిర్ణయాన్ని మార్చుకోలేవా?" అభ్యర్థించింది జ్వాల.

నవ్వాడు రంజిత్.

"జ్వాలా ప్రేమించిన ప్రతి ఆడదాన్ని పెండ్లి చేసుకుంటే ఇప్పుడు నువ్వు నాకు ఎన్నో భార్యవవుతావో నాకు సరిగా గుర్తులేదు. సో. మన మధ్య జరిగిన సీరియల్ ఈరోజుతో ఫినిష్" విలాసంగా విసిరివేశాడు నోటిలోని సిగరెట్‌ను.

"రంజిత్. నేను లేందే బ్రతకలేనన్న నీవేనా యిలా మాట్లాడుతోంది. మన ఆనందానికి తీపి గుర్తు నాలో రూపం పోసుకుంటోంది." తన వైపుకు తిప్పుకోబోయింది జ్వాల.

"తీపి గుర్తు అనుకుంటే భద్రంగా పెంచుకో! కానీ చేదుగుర్తు అనిపిస్తే వీధికి ఐదు హాస్పిటల్స్ తక్కువ లేవు. వస్తా."

* * *

స్థలం: హైదరాబాద్
కాలం: వర్తమానం

"సారీ సంధ్యా! మన పెండ్లి జరగదు."

"రవీ"

"నన్ను క్షమించు సంధ్యా. ఈరోజే నాన్న గారి నుండి లెటర్ వచ్చింది. మా మావయ్య కూతురుతో పెండ్లి నిశ్చయమైందట. నాన్న మాటకు తల ఒగ్గక తప్పదు. కానీ నా మనసెప్పుడూ నీదే"

"నా మనసేకాదు నా తనువూ నీదేఅయింది రవీ!"

"సారీ సంధ్యా! ఆవేశంలో ఇద్దరం తప్పు చేశాము నన్ను క్షమించు."

* * *

స్థలం: వైజాగ్
కాలం: వర్తమానం


"నువ్వు ఇలా మారిపోతావని కలలోకూడా అనుకోలేదు మనోజ్"

"మారింది నేనుకాదు నువ్వు. నన్ను ప్రేమిస్తున్నట్లు నటిస్తూ ఆ రామంగాడితో నీతిరుగుళ్ళు నాకు తెలియవనుకున్నావా?"

"లేదు మనోజ్! నా మనస్సు, నా తనువు నీకు తప్ప మరెవరి స్వంతం కాదు. కాబోదు" అశ్రునయనాలతో అర్థించింది అర్చన.

"నో! నిన్ను పెండ్లి చేసుకోవడంవల్ల. నాకు కావలసింది నీలాంటిది కాదు. అయినా పెళ్ళికిముందే నాతో తిరిగిన నువ్వు రేపు మరొకడితో తిరగవని నమ్మకమేముంది. నో క్వశ్చన్ ఆఫ్ ఆర్గుమెంట్ గెటవుట్."

* * *



స్థలం: కలకత్తా
కాలం: వర్తమానం

"హలో. మీరు ఆంధ్రావారు కదూ"-రంజిత్.

కాఫీ సిప్ చేస్తున్న రవి తలపైకెత్తి "యస్. ఐయామ్ రవీ ఫ్రమ్ హైదరాబాద్."

"గ్లాడ్ టు మీట్ యూ! మీ పరిచయం నాకు చాలా సంతోషంగా వుంది. ఎంతైనా ఒక ప్రాంతం వాళ్ళం కదా." కూర్చున్నాడు రంజిత్.

"హలో మిస్టర్ మనోజ్! కమాన్ వీరు-"

"ఐయామ్ రంజిత్ ఫ్రమ్ విజయవాడ"

"సర్‌ప్రైజ్. మనమంతా ఇక్కడ మిత్రులం కావడం చాలా సంతోషం-" మరో కుర్చీలో కూర్చున్నాడు రవి.

ఒకరిగురించి ఒకరు పరిచయాలు, ఉద్యోగాలు, రాజకీయాలు అన్నీ ముగిశాయి. చివరగా "మీ మిసెస్ ఏంచేస్తారు?" "మీ మిసెస్ ఏం చేస్తారు?" అంటూ భార్యలమీదికి చర్చ మళ్ళింది.

"నా భార్య! నిజంగా ఆమె నాకు దొరకడం నా అదృష్టంగా భావిస్తున్నాను. రియల్లీ షి ఈజ్ వెరీగ్రేట్. ఎంత సిగ్గో చెప్పలేను. అసలు ఇన్నాళ్ళయినా మాపాలవాడి మొఖంకూడా తెలియదు" ఒకింత గర్వం తొణికింది రంజిత్ స్వరంలో.

"మా మిసెస్! చాలా సాంప్రదాయమైన కుటుంబంలో నుండి వచ్చింది. నేను యింటికెళ్ళడం మరో పావుగంట లేటయితే పోలీసుల ద్వారా-వైర్‌లెస్‌లో తప్పిపోయినట్టు ప్రకటన వేస్తుంది. నిజంగా మనల్ని అంతగా అభిమానించి ప్రేమించే భార్యకు మనం ఎంతచేసినా ఋణం తీర్చుకోలేము" తల పైకెత్తి తన శ్రీమతిని కండ్లముందే నిలుపుకున్నాడుమనోజ్.

"గుణవతి అయిన భార్య దొరకటం అపదు

అట్టిది ముత్యము కంటెను అమూల్యమైనది అని సిలోన్ రేడియాలో క్రైస్తవభక్తి కార్యక్రమంలో విన్నట్టు గుర్తు. ఎంత నిజం? చెబితే నవ్వొస్తుంది. పిల్లలు ఎలా పుడతారండీ అని అడిగింది. వాట్ ఎన్ యిన్నోసెంట్ ఈజ్ షి!"- రవి ఇంకా నవ్వుతూనే చెప్పాడు.

"సో లెటజ్ సెలబ్రేట్. మనం ముగ్గురం ఫ్యామిలీస్‌తో ఫంక్షన్ జరుపుకుందాం."

"విత్ ప్లజర్! నెక్స్ట్ సండే హోటల్ కావేరి"

"ఓకే!"

"ఓకే!"

* * *

స్థలం: హోటల్ కావేరి.

కాలం: వర్తమానం

"హలో మిస్టర్ రంజిత్! మీకోసమే వెయిట్ చేస్తున్నాం. మీట్ మై వైఫ్ మిసెస్ అర్చన."

అన్ని రకాల ఫార్మాలిటీస్ పూర్తయ్యాయి. రంజిత్‌ను చూసి జ్వాల, జ్వాలనుచూసి రంజిత్ ఒకింత తొట్రుపాటు పడడం రవి గమనించినా బహుశా క్రొత్త పరిచయం అని అనుకొని వుండొచ్చు.

ఆడవాళ్ళు ముచ్చట్లో పడ్డారు.

"ఇంకా మనవాడు రాలేదే! ఎంతైనా మన తెలుగు పంక్చ్యుయాలిటీ పోనిచ్చుకున్నాము కాదు."

"అదుగో వచ్చేస్తున్నారు"అరిచాడు రంజిత్.

"హాయ్! మీట్ మైమిసెస్ సంధ్య" మనోజ్ పరిచయాలు చేస్తున్నాడు.

రవిని చూసి సంధ్య- సంధ్యనుచూసి రవి.

మనోజ్‌ను చూసి అర్చన- అర్చనను చూసి మనోజ్ ఒకే విధంగా తడబడ్డా కొత్తదనంఅనే ముసుగు కొంత, డిమ్‌లైట్ల వెలుగు మరికొంత కొట్టిపడేశాయి.

బేరర్ టేబుల్‌పైన ఏవేవో సర్దుతున్నాడు. అర్చన, జ్వాల సంధ్యా తేలుకుట్టిన దొంగల్లా ఎవరికివారే బిక్కు బిక్కు మంటున్నారు.అయినా ఏదోఒకటి కల్పించుకొని కృత్రిమంగా మాట్లాడు కుంటున్నారు.

కానీ మనవాళ్ళు——

"పాపం రంజిత్ ఎంత మంచివాడు. అతనికి ఇలాంటిదిభార్యా 'నిన్ను మించినఅందగాడు ఉండ డేమో' అంటూ బెడ్‌పై నన్ను రెచ్చగొట్టే అర్చనను వీడెంత అమాయకంగా ఆరాధిస్తున్నాడు. పూర్ ఫెలో!" పాపం రంజిత్‌వంక జాలిగా చూస్తు లోలోపల గునుస్తున్నాడు మనోజ్.

"మైగాడ్! రవి యు ఆర్ రియల్లీ వెరీ అన్ లక్కీ ఫెలో. ఐ పిటీ యూ! నా బిడ్డనుకూడా మోసిన జ్వాల, పిల్లలెలా పుడతారు అని నిన్ను అడిగిందా? మోసపోయావు మిత్రమా." రవి వైపు జాలిగా చూశాడు రంజిత్.

"ఇది నిజమే? సంధ్య మనోజ్ భార్యా! అతనే ఆరాధ్య దైవమా? మరి నేనో. మెరిసే ఆ అంద మంతా బంగారమే అనుకుంటున్నాడు. పిచ్చి వాడా ఆ బంగారాన్ని నేను దోచుకున్నానురా! నీకు మిగిలింది రోల్డుగోల్డే." నీ అందాన్ని నేను ముందే అనుభవించానని గర్వపడ్డాడు ఒకంత.

* * *

పార్టీ ముగిసింది. బిల్లు బానే అయింది. కానీ ఏదో లోపం. ఎక్కడా? పార్టీలోనా? అయి వుండదు. ఎందుకంటే అది అతిఖరీదైన హోటల్ కాబట్టి. మరెక్కడ? భార్య చెడ్డదని ఊరందరికి తెలిసి నా భర్తకు మాత్రం ఆవార్త చేరదు. చేరితే - మరొకడి భార్యతో తనకు అక్రమ స-బంధం వుందని అందరూ చెప్పుకుంటుంటే గర్వపడే మగాడు తన భార్యకు మరొకడితో సంబంధం వుందని తెలిస్తే- ఇంకేముంది పాత కథే కొంత కిరోసిన్, లేక ఓ సిలెండర్ గ్యాస్ వృథా అయిపోతాయి. ఆ పాపం నేను చేయ దలుచుకోలేదు. అందుకే ఈ మిత్రుల కథ ఇలా సుఖాంతం చేస్తున్నాను. దయచేసి మీరూ చెప్ప రుగా?

గమనిక:- ఇది ఎవ్వరినీ కించపరచాలని వ్రాయ లేదు. ఎవరికైనా బాధ కలిగితే అందుకు నా బాధ్యత లేదు. అయినా క్షమించమని కోరుతూ సెలవు.

—పి. హైమవతీదేవి
వైఫ్ ఆఫ్ పి. బెన్హర్
ఐతానగర్ తెనాలి.

## వద్దెపల్లి పదాలు



కాకాలు పట్టేటి కాకి మూకలకేమొ
కనకాభిషేకాలు మనసా!
కవులు, మేధావులకు, కష్టజీవుల
కేమొ
కన్నీటి శోకాలు తెలుసా!

*

భాగ్యనగరాన ఆరోగ్యమేవిధి
నిలుమ,
దోమలెన్నో వెలసె మనసా!
నిదురపోనీయని దొడ్డ దోమల
మూడ
దొంగలే నయమైరి తెలుసా!

*

అధికార పార్టీగ అక్రమం జరిపినా
నాయకుడె అంటారు మనసా!
న్యాయమ్ముకై పేద నడుమే
బిగించితే
నక్సలైటంటారు తెలుసా!